

448 మంది సర్టిఫికెట్ల పరిశీలన

మహబూబ్ నగర్ : జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్స్ ఎస్సై అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. శుక్రవారం 3వరోజు పోలీస్ కానిస్టేబుల్,ఎస్సై అభ్యర్థుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియను జిల్లా ఎస్పీ కె.నరసింహ పరిశీలించారు. జిల్లా నుండి ఎస్సై , కానిస్టేబుల్ ఉద్యోగాల కొరకు వ్రాత పరీక్షా అర్హత పొందిన అభ్యర్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగినట్లు వెల్లడించారు. జిల్లా పరిధిలో మొత్తం 500 మంది అభ్యర్థులకు గాను 448 మంది అభ్యర్థులు హజరైయ్యారని తెలిపారు.448,మంది అభ్యర్థులకు ధ్రువపత్రాలను పరిశీలించామన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఏ.ఓ రుక్మిణి బాయి, సాయుధ దళ డి.ఎస్పీ శ్రీ శ్రీనివాసులు, సుపెరిండెంట్ యెహోవా దాస్, ఐటీ సెల్ సిబ్బంది, పరిపాలన విభాగం సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




శత్రు దుర్భేద్యం

ప్రతాపరుద్రుని కోట

- నల్లమల కే తల మాణికం
- నేడు మాఫియా చేతిలో వినాశనం
- గుప్త నిధుల తవ్వకాలతో శిథిలమవుతున్న కోట

పురాతన కాలంలో శత్రువుల దాడి నుంచి కాపాడుకోవడానికి ఏర్పాటు చేసుకున్న ప్రతాపరుద్రుని కోట. నేటికీ శక్తులు దుర్భేద్యంగా ఉంది. ఇప్పటికీ ఆనాటి కాలంలో రాజుల స్థావరాలు గుర్రాల కోసం ఏర్పాటుచేసిన పాకలు కోనేరులు మనకు దర్శనమిస్తాయి.అయితే నేడు కొంతమంది మాఫియాల చేతిలో విధ్వంసానికి గురవుతుందని ఆరోపిస్తున్నారు. గుప్త నిధులు ఉన్నాయన్న కారణంతో ఆదిమ కాలం నాటి రూపాన్ని ధ్వంసం చేస్తున్నారు. శ్రీశైలం రహదారి మార్గమధ్యంలో దట్టమైన నల్లమల అభివృద్ధి ప్రాంతంలో ఉండే ప్రతాపరుద్రుని కోటను పర్యాటక కేంద్రంగా రూపొందించాలని పలు పార్టీలు ప్రజాసంఘాలు కోరారు.



నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నల్లమల అడవుల రహస్యాల మూట విప్పితే ఒళ్లు జలదరించే అనేక అద్భుతాలు ఆవిష్కృతమవుతాయి. ఈ అడవుల్లోని రహస్యాలను ఛేదించేందుకు పురావస్తు పరిశోధకులు నిరంతర అన్వేషణలో ఉన్న.. ఇంకా సేకరించాల్సిన అనేక అంశాలు అంతుచిక్కని రహస్యాలుగానే ఉన్నాయి. స్వాంత్రత్య పోరాటాల్లో పాల్గొన్న దేశభక్తులను అండమాన్ కాలాపానీ జైల్‌లో నిర్భంధించి శిక్షలు అమలు చేసేవారనేది జగమెరిగిన సత్యం. అయితే అదే తరహాలో నల్లమల అడవుల్లో నిజాం కాలాపానీ జైలు నిర్మించి తెలంగాణ సాయుధ పోరాట యోధులపై, దేశభక్తులపై రాజద్రోహం కేసు నమోదుచేసి మరణించేంతవరకు శిక్షలు విధించిన విషయం నల్లమల అడవుల్లోని రహస్యాల్లో ఒకటిగా నిలిచింది.



కరువు జిల్లాగా ఆకలిని నింపుకుని వలసలను పులుముకున్న మహబూబ్ నగర్ జిల్లా చరిత్రలో అనేక అద్భుతాలు దాగి ఉన్నాయి. కొల్లాపూర్ కృష్ణాపరివాహక ప్రాంతంలో కోహినూర్ వజ్రం లభించడంతో పాటుగా కాకతీయ ప్రతాపరుద్రుడు శత్రుదుర్భేద్యమైన కోటను ఈ అడవుల్లోనే నిర్మించినట్లు సుప్రసిద్ధ పురావస్తు పరిశోధకుడు పివి పరబ్రహ్మశాస్త్రి ప్రపంచానికి చాటారు. ఇలాంటి ఎన్నో రహస్యాల పొదిలో నిజాం 1905లో కాలాపానీ జైలు నిర్మించి బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, నిజాం పాలనపై తిరగబడ్డ యోధులను నిర్భందించారు.

అమ్రాబాద్ మండలంలోని మన్ననూరు అడవిలో చుట్టూ కొండలు, తప్పించుకునే అవకాశాలు లేకుండా జైలును నిర్మించి అనేకమంది స్వాతంత్ర్య సమర యోధులను, తెలంగాణ సాయుధ పోరాట యోధులను నిర్భందించి కఠినమైన పనులు చేయించి మరణించేంతవరకు శిక్షించే వారని తెలుస్తోంది. మన్ననూరు కాలాపానీ జైలు నుంచి తప్పించుకునే సాహసం చేసిన వారిని నేరుగా మృత్యు కుహరాల్లోకి పంపించేవారని చరిత్రకారులు చెప్తున్నారు. అయితే శిక్ష పొందిన వారి రికార్డులను కూడా లభ్యం కాకుండా నిజాం పటిష్టమైన చర్యలు తీసుకోవడంతో పాటుగా అత్యంత కట్టుదిట్టమైన భద్రతా సిబ్బంది ఉండేవారని సమాచారం.

జైలు నిర్మించిన ప్రాంతంలో భూగర్భ జలాలు కలుషితమై నల్లగా ఉండటంతో ఈ ప్రాంతానికి కాలాపానీ అని పేరువచ్చింది. భూగర్భ జలాలు ఇప్పటికీ ఫ్లోరైడ్‌తో నిండి ఉండటంతో ఇక్కడి నీరు తాగితే మరణమే శరణ్యం అయ్యేదని తెలిసింది. జైల్లోని ఖైదీలతో కఠినమైన పనులు చేయించి బలవంతంగా కాలాపానీ తాగించేవారని చరిత్రకారులు చెప్పారు. విషతుల్యమైన నీరు తాగడంతో అంతుచిక్కని వ్యాధులతో ఖైదీల ఆరోగ్యం క్షీణించి మరణించేవారని తెలిసింది. ఆర్యసమాజ్ ఉద్యమకారుడు పండిట్ నరంద్ర జీని ఈ జైల్లోనే వేసి మూడున్నర సంవత్సరాలు నిర్భందించారు. అనంతరం ఆయన ఆరోగ్యం క్షీణించింది. అయితే స్వాంత్రత్య పోరాటంలో పాల్గొని జైలు నిర్బందంలో ఊపిరి ఆగిపోయిన ఎందరో దేశభక్తులు శిక్ష అనుభవించిన మన్ననూరు కాలాపానీ జైలును దేశం మరిచిపోయింది. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో చోటుదక్కపోవడంతో దేశభక్తుల చరిత్ర నల్లమలలోనే నిక్షిప్తమైపోవడం విచారకరం.

మరణించేవరకు శిక్ష

ఈ జైల్‌లో నిర్బంధిస్తే ఇక అంతిమ ఘడియలు దాపురించినట్టేనని చరిత్రకారుడు, కాలపానీ జైలుపై విస్తృత పరిశోధన చేసిన ద్యావనపల్లి సత్యనారాయణ చెప్పారు. ఈ జైల్లో వేసిన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. తీవ్రమైన దేశద్రోహం ఆరోపించి జైల్లో వేసేవారని, విషతుల్యమైన కాలాపానీని తాగించి నెమ్మదిగా చంపేవారని చెప్పారు. 1965 వరకు మన్ననూరుకు కనీసం రహదారి కూడా లేదన్నారు. అండమాన్ జైలు చుట్టూ సముద్రం ఉంటే ఈ జైలు చుట్టూ దండకారణ్యం ఉండటంతో ఖైదీలు తప్పించుకునే అవకాశాలే లేవన్నారు.

కాంగ్రెస్‌లోకి పలుపార్టీల నాయకుల చేరిక

నవతెలంగాణ -మహబూబ్ నగర్

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి శుక్రవారం పెద్ద ఎత్తున చేరికలు చేరారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గం హన్వాడ మండలం యారోనిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహబూబ్ నగర్ టౌన్ 27 వార్డ్ వల్లభ్ నగర్, గణేష్ నగర్ కు చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబెదుల్లా కొత్వాల్, మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధమయ్యారని తెలిపారు.బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పేందుకు పెద్ద ఎత్తున వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని గుర్తుచేశారు. ఈ చేరికలు ఆరంభం మాత్రమేనని, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని జీఎంఆర్ తెలిపారు. అదేవిధంగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పార్టీ గెలుపు కోసం అహర్నిశలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత రాఘవేంద్ర రాజు, జిల్లా మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బెనహర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిబాబా, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ , హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటయ్య , హన్వాడ మండల కాంగ్రెస్ నాయకులు టంకరి కృష్ణ యాదవ్, మహబూబ్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లు నరసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు జె. చంద్రశేఖర్, వివిధ విభాగాల కాంగ్రెస్ అధ్యక్షులు, హన్వాడ, మహబూబ్ నగర్ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

పండుగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి

- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవ తెలంగాణ- మిడ్జిల్

ప్రతి పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మిడ్జిల్ మండల కేంద్రంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బరిగెల సుదర్శన్ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు జంగా రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ శ్రీనువాస్ రెడ్డి సర్పంచ్ లు రాధిక వెంకట్ రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, రాధిక ప్రతాప్‌రెడ్డి, మంజుల భాస్కర్ నాయక్,ఉప సర్పంచ్ లు పద్మ మల్లయ్య, తిరుపతి నాయక్,వార్డు సభ్యులు గోపాల్ ముదిరాజ్, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు జగన్ గౌడ్, ఆచారి, కరుణాకర్‌రెడ్డి, గంజిశేఖర్, రవీంద్రా ,శ్రీనివాసులు, వెంకటేశ్,కుమార్,శేఖర్, యాదయ్య నర్సింహ,వెంకటయ్య కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

తాగునీరు లేక ఇక్కట్లు...



తాడూర్ : మిషన్ భగీరథ తాగునీరు లేక తాడూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీవాసులు గత మూడు రోజుల నుంచి నీళ్ల లేక ఇబ్బందులను ఎదుర్కొం టున్నార బిఎంపీ పార్టీ పార్లమెంట్ గడ్డం విజయ్ కాలనీవాసులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఇంటింటికి మిషన్ భగీరథ నీరు అందిస్తామని చెప్పి మూడు రోజులు గడుస్తున్న ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి కోసం దూరం ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పరశురాములు రమేష్ లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ కసిరెడ్డికి ఘన సన్మానం



వెల్దండ : వెల్దండ మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కి వెల్దండ గ్రామ రైతులు ఘనంగా సన్మానించారు. కే ఎల్ ఐ డి 82 కాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నష్టపరిహారాన్ని మంజూరు చేయించారని, రైతులు సంతోషంతో కసిరెడ్డి నారాయణ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అల్లం తోట బావి తండాకు చెందిన సుదీర్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కేక్ కట్ చేసి తినిపించారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారానే వెల్దండ రైతులకు నష్టపరిహారం అందిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కప్పగడ్డ సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్, ఎంపీటీసీ కార్లు రామ్, నాయక్ సర్పంచ్ లు రామకృష్ణ, కుమార్ నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి నాయక్, నాయకులు నారాయణ , హరికిషన్,అరుణ్ నాయక్, సుదీర్,రామ్ కోటి,రాంచందర్,రైతులు వెంకట్ రెడ్డి అల్వాల్ దేవేందర్, బొక్కల శ్రీనివాస్, మిరియాల శీను బాలస్వామి, యాదయ్య, శేఖర్,లక్ష్మయ్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

22న జడ్చర్లలో బహిరంగ సభ

నవతెలంగాణ -మిడ్జిల్

ఈనెల 22న జడ్చర్ల పట్టణంలో నిర్వహించే బీజేపీ బహిరంగ సభను జయప్రదం చేయాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజశేఖర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని రాజేశ్వర్ స్వగృహంలో బీజేపీ మండల అధ్యక్షులు కావలి నరేందర్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల చివరి పాలన విజయవంతం పూర్తి చేసుకున్నదని తెలిపారు. సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు ప్రతి పల్లెకు తీసుకెళ్లాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించారని, ప్రజా సమస్యల కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాజేశ్వర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి వాసుదేవ్, మండల నాయకులు రాములు, రామకృష్ణ, శేఖర్ ,పట్నం జంగయ్య అంజి ,అరవింద్ పాల్గొన్నారు.

తొమ్మిదేళ్ల పాలనలో పట్టణాల అభివృద్ధి : మంత్రి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మహబూబ్ నగర్ పురపాలక సంఘం అధ్వర్యంలో పట్టణ ప్రగతి కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, యువజన సర్వీసుల శాఖల మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం పట్టణ ప్రగతి కార్యక్రమం శిల్పారామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహబూబ్ నగర్ పట్టణం లో గత 9ఏండ్ల కాలంలో చేపట్టిన పలు చారిత్రాత్మక పనులు, జంక్షన్ ల అభివృద్ధి, టాంక్ బండ్ అభివృద్ధి, హైలాండ్ నిర్మాణం, శిల్పారామం, సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణం, రోడ్ల నిర్మాణం, నాళాల అభివృద్ధి, మంచినీటి సరఫరా, వీధి దీపాల అలంకరణ, పట్టణ సుందరికరుణ, మురుగు నీటి కాలువల నిర్మాణం, వరద కాలువల నిర్మాణం, మెరుగైన శానిటేషన్ సిస్టం ఆధునీకరణ, పార్క్ ల ఏర్పాటు, అభివృద్ధి, పట్టణానికి చెందిన మహిళలకు ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాలను అమలు, పెన్షన్లు, పట్టణాభివృద్ధి కోసం చేపట్టి.. పూర్తి చేసిన పలు అభివృద్ధి పనుల కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజల మధ్య కింద కూర్చోని మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ సభకు హాజరైన వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్, ఎస్పి నరసింహ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు మూడ చైర్మన్ గంజి వెంకన్న ముదిరాజ్, జిల్లా రైతు బంధు చైర్మన్ గోపాల్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్ లు, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఇతర ప్రజా ప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారులు, పాల్గొన్నారు.

ముదిరాజ్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేట పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో నూతనంగా నిర్మించనున్న ముదిరాజ్ సేవకుల సంఘం భవనానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు శుక్రవారం భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే బాలరాజు భవనం నిర్మాణం కోసం రూ: 20 లక్షలు మంజూరు చేసి స్థలం కేటాయించి పనులను ప్రారంభించారు. సంఘం నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో హైదరాబాద్ నడిబొడ్డున అన్ని కులాల ఆత్మగౌరవం కోసం భవనాలు చేపట్టి ఆదర్శంగా ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ ను ఆదర్శంగా తీసుకొని అచ్చంపేట నియోజకవర్గంలో అన్ని కులాలు, సంఘాలకు స్థలాలు కేటాయించి భవనాల నిర్మాణం కోసం పెద్ద సంఖ్యలో నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. అన్ని వర్గాల ప్రజలు, సంఘాలు, సభలు సమావేశాలు, వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి సంఘ భవనాలు అత్యవసరంగా మారడంతో వారందరి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి, సంఘం భవనాల నిర్మాణాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ముదిరాజ్ సేవకుల డివిజన్ సంఘానికి స్థలం కేటాయించి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జిల్లా రైతు సమితి అధ్యక్షులు మనోహర్ ను సంఘం నాయకులు ప్రత్యేకంగా స్వాగతం పలికి సన్మానించారు. వచ్చే ఎన్నికల్లో ముదిరాజ్ సేవకుల సంఘం పూర్తిగా అండగా ఉంటుందని ప్రకటించారు. కార్యక్రమంలోఅచ్చంపేట డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్, ఉపాధ్యక్షులు అర్జునయ్య, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్,సహకార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి రాజు, గౌరవ అధ్యక్షులు చెంద్రమౌళి కుల పెద్దలు పర్వతాలు, సురేష్, శ్రీనివాస్,చంద్రయ్య, వేణుగోపాల్, రామకృష్ణ, రవేందర్, గణేష్, ఇంద్రయ్య, తిరుపతయ్య,రాజు,మాధవ్, నర్సింహ, వేణుగోపాల్, సురేష్ , శ్రీనివాస్, నర్సింహ, సుధాకర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు పెంచాలి :సీఐటీయూ



నవతెలంగాణ -మహబూబ్ నగర్

గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ,(జేఏసీ)సీఐటీయూ , ఏఐటియుసి ,ఐఎఫ్టియూ, బీఆర్ఎస్ కేవీ ,స్వతంత్ర సంఘాలు జేఏసీ నాయకులు అన్నారు.శుక్రవారం జూన్ 21 తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తామని డిమాండ్ చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి డిపిఓ వెంకటేశ్వర్లు, ,కలెక్టరేట్ ఏవో శంకర్‌కి సమ్మె నోటీసులు అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి మరియు గ్రామపంచాయతీ యూనియన్ జేఏసీ నాయకులు నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలుపరచాలన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా గ్రాట్యుటీ,పెన్షన్ అమలు పరచాలని ,ప్రమాద బీమా 10 లక్షలు చేయాలన్నారు. ప్రమాదంలో చనిపోయిన కార్మిక కుటుంబాల వారసులకు నియామక పత్రాలు ఇవ్వాలని. వారాంతపు సెలవులు .ఐడి కార్డులు, సంవత్సరానికి మూడు జతల బట్టలు అత్యవసర సెలవులు ఎనిమిది గంటల పని ,ప్రమాద బీమా చట్టం ,కనీస వేతనాలు తదితరవి రాష్ట్రవ్యాప్తంగా అమలు పరచాలన్నారు.జూన్ 21 తర్వాత సమ్మెలోకి వెళ్తున్నామని ,ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని. పర్మనెంట్ చేయాలని కోరారు. ట్రెజరీ లా ద్వారా జీతాలు అందించాలని ,పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కురుమూర్తి ఒక ప్రకటన తెలిపారు. ఇందులో జిల్లా జిల్లా కార్యదర్శి ఎం వెంకటేష్ గౌడ్, జి నారాయణ ,నాగరాజు శ్రీనివాసులు ,నరసింహులు, సీఐటీయూ జిల్లా నాయకులు రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

26న నిరాహార దీక్షలు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఉమ్మడి జిల్లాల్లో స్కూళ్లలో పనిచేస్తున్న స్వీపర్ల సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని టిఎఫ్టియు జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు - స్కూల్ స్వీపర్ల కష్టాలు, కన్నీళ్లు అనే అంశంపై జిల్లా కేంద్రాలలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని టీయఫ్‌టీయూ కార్యాలయంలో పాఠశాల స్వీపర్ల సంఘం ఉమ్మడి జిల్లా బాధ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు అనేక సంవత్సరాలుగా స్కూల్ స్వీపర్లు ఆ సమస్యల పరిష్కారం కొరకు శాంతియుతంగా ప్రభుత్వానికి విన్నపాలు చేస్తున్నప్పటికీ ఎలాంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్త చేశారు. ఇక తమ ముందు తెలంగాణ ప్రభుత్వం పై పోరాటం తప్ప మరో మార్గం లేని పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇందులో భాగంగా ఈనెల 26 నుంచి నిరాహార దీక్షలకు పూనుకుంటామని వారు తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాలలో ప్రజా సంఘాలతో, రాజకీయ పార్టీల నాయకులతో,ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థి సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు.రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు - స్కూల్ స్వీపర్ ల కష్టాలు కన్నీళ్లలి అనే అంశంపై చర్చ గోష్టి నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం అప్పటికీ పరిష్కారం చేయని యెడల సమరశీల పోరాటాలకు సిద్ధపడతామని వారు హెచ్చరించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల స్వీపర్లకు నెలకు రూ. 1623 వేతనం చెల్లిస్తున్నారని తెలిపారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణ ప్రభుత్వానికి ఇది సిగ్గుచేటన్నారు.విధులు నిర్వహిస్తూ చనిపోయిన వారి కుటుంబాలలో ఒకరికి కూడా ఉద్యోగాలు ఇవ్వటం లేదన్నారు. కనీసం చావు ఖర్చులు ఇచ్చిన సందర్భాలు కూడా లేవని తెలిపారు. 60 ఏళ్ళు నిండిన వారిని ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్ ఇయ్యకుండా తొలగిస్తున్నారు. ఇది అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.తమ న్యాయమైనా డిమాండ్లకు ప్రజలు, పౌర సమాజం సంపూర్ణ మద్దతునిచ్చి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమంలో స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.గట్టున్న, వనపర్తి జిల్లా బాధ్యులు బాలా గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా బాధ్యులు నర్సింలు, కల్వకుర్తి వెంకటయ్య, నారాయణపేట జిల్లా బాధ్యులు శేఖర్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యాసంస్థల మెనూ టెండర్ ఖరారు

- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్



నవ తెలంగాణ కంద నూలు

మన్ననూర్ ఐటీడీఏ పరిధిలోని నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్, వనపర్తి, గద్వాల, నారాయణపేట ఐదు జిల్లాల్లో కొనసాగుతున్న 18 ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఈ నూతన విద్యాసంవత్సరంలో మెనూకు అవసరమైన ఆహార పదార్థాల సరఫరాకు టెండర్లు ఖరారు చేశామని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ మోతీలాల్, గిరిజన సంక్షేమ శాఖ ఆర్. సి ఓ, ఎఎటిడబ్ల్యుఒలు, గురుకుల ప్రిన్సిపాల్స్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, టెండర్లు దాఖలు చేసిన కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. మెనూ అమలులోగానీ, ఆహార పదార్థాల సరఫరాలోగానీ తేడాలొస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....మన్ననూర్ ఐటీడీఏ పరిధిలోని గురుకుల బాలికల, బాలుర కళాశాలలతోపాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వెల్దండ మండలంలో నిర్వహిస్తున్న ఏకలవ్య రెసిడెన్షియల్ మోడల్ స్కూల్‌లో మెనూ అమలుకు సంబంధించి 18 గురుకుల పాఠశాలల వారీగా టెండర్లను ఆహ్వానించగా గురుకులాల వారీగా దాఖలు అయ్యాయన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు టెండర్లు ఖరారైన సంబంధిత కాంట్రాక్టర్లు నిబంధన మేరకు నాణ్యమైన సరకులను సరఫరా చేయాలని, ముఖ్యంగా గుడ్లు సరఫరాకు సంబంధించిన కాంట్రాక్టర్‌కు ప్రత్యేక సూచనలు చేశారు. అలాగే స్కిన్‌లెస్ చికెన్‌ను సరఫరా చేయాలని, అరటిపండు పరిమాణం పెద్దదిగా ఉండాలన్నారు. దీనిపై సంబంధిత పాఠశాలల బాధ్యులు దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రతినెలా అన్ని పాఠశాలలు, గురుకులాల హెచ్‌ఎంలు, ప్రిన్సిపల్స్, వార్డెన్లలతోపాటు కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహిస్తామని సూచించారు. మెనూ అమలుకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతీలాల్ గిరిజన సంక్షేమ శాఖ గురుకులాల ఆర్సీఓ నాగార్జున, గిరిజన సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు.





వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి సీపీఐ(ఎం)

ఆత్మకూరు : వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యవర్గ దర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి ఎం.డి. జబ్బర్ అన్నారు. మదనాపురం మండలం ఆత్మకూరు రోడ్డు లో గల నేల్వి డి మదనాపురం గ్రామాల మధ్యన ఉన్న ఒక చెట్టు వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను శుక్రవారం సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యవర్గ దర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి ఎం.డి. జబ్బర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా సీపీఐ(ఎం) పార్టీ మరియు ఇతర పార్టీలు పోరాట ఫలితంగా ఊక చెట్టు వాగు పై వంతెన నిర్మాణం ప్రారంభమైందన్నారు.నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.ఇప్పటివరకు జరిగిన పనులు క్యూరింగ్ సరిగా లేదని తెలుస్తుందని కావున క్యూరింగ్ సరిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి ఎస్ రాజు, మండల నాయకులు వెంకటరాములు, విష్ణు, చెన్నయ్య, వెంకటేష్, చిరంజీవి, మణి వర్ధన్ ,లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీకి ఎమ్మెల్యే బహుమతి అందజేత

నవతెలంగాణ-కొత్తకోట



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కొత్తకోటలో మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గుంత మౌనికకు చాక్లెట్ ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఇండ్లు ఇండ్ల స్థలాలపై పేదలకు అవగాహన



నవతెలంగాణ- వనపర్తి

ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చిన వారికి స్థలాలు చూపాలని ,పట్టాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం పీర్లగుట్టలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ గత పది ఏళ్లుగా గుడిసెలేసుకొని నివాసముంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని ,ఇంటి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వనపర్తి పట్టణం తో పాటు వనపర్తి మండలంలోని గ్రామాలలో ఇంటి స్థలం లేని వారికి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. పట్టాలు గతంలో ఇచ్చిన వారికి స్థలాలు చూపాలని, మెంటేపల్లి, పెద్దగూడెం, కడుకుంట్ల, సవాయిగూడెం , చంద్రపూర్, నాగమ్మ తండా, చిట్యాల పడమటి తండా, చిట్యాల తదితర గ్రామాలలో ప్రభుత్వ భూములు ఉన్నాయని, వాటికి ప్రభుత్వం పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి డబ్బులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని పేదలంతా వ్యక్తిగత ధరకాస్తులతో జూన్ 23న శుక్రవారం ఉదయం 10 గంటలకు వనపర్తి అంబేద్కర్ చౌక్ కు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కమిటీ సభ్యులు సాయి లీల, నాయకులు ఉశెనమ్మ, పద్మ నరేష్ ,మాసమ్మ, భాస్కరు, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



కొత్తకోట : మహిళలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే సమాజం బాగుపడుతుందని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ మహేష్ అన్నారు. శుక్రవారం కొత్తకోట మండలం నిర్వేన్ గ్రామంలో తెలంగాణ భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి(కార్మిక శాఖ) వారి సహకారంతో నేషినల్ అకాడమీ ఆఫ్ ట్రక్షన్స్ వారిచే గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 90 రోజుల (టైలరింగ్) ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసిన మహిళలకు వృత్తి నైపుణ్య శిక్షణ15 రోజుల పాటు తీసుకున్నా కార్మికులకు ఉచితంగా కుట్టుమిషన్లు,సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక శాఖ ద్వారా పొందే ప్రయో జనాల గురించి తెలుపుతూ అర్హులైన వారందరు లేబర్ కార్డు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ విశ్వనాథం మాటాడుతూ శిక్షణ పొందిన వారికి అభినందనలు తెలుపుతూ ఇట్టి అవకాశం మా గ్రామానికి కల్పించిన ఏసీఎల్ ఏఎల్ ఓ వేణుగోపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మీ స్కూల్ కమిటీ చైర్మన్ నరేందర్, న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ నిజలింగప్ప, మండల భవన నిర్మాణ కామిక సంఘ అధ్యక్షులు వెంకటయ్య, గ్రామ సంఘ అధ్యక్షులు నరసింహ, మాజీ అధ్యక్షులు వెంకటేష్, శిక్షకులు కవిత, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల పరామర్శ..,



ఆత్మకూర్ : అమర చింత మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు కొత్తకోట దయాకర్ రెడ్డి ఈనెల 13వ తేదీన చనిపోవడం జరిగింది. .ఆయన కుటుంబ సభ్యులను శుక్రవారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మహబూబ్నగర్ జిల్లా పర్కాపురం గ్రామం లోని స్వగృహం నందు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ దయాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నారెడ్డి ,సంపత్ కుమార్ ,ప్రదీప్ గౌడ్ మధుసూదన్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలపైకి దూసుకెళ్లిన కారు

- శోక సముద్రంలో రాయిచెడు
- రోడ్ల అధికారుల నిర్లక్ష్యతో ఇద్దరు బలి



ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం పరిధిలో రాయిచెడు గ్రామంలో శుక్రవారం సాయంత్రం షిఫ్ట్ డిజైర్ కారు చెన్నారం స్టేజి నుండి సింగారం వెళ్తున్న కారు రాయిచేడు గ్రామంలో ఇంటిపక్కల చెట్టు కింద నీడకు సేద తీరుతున్న ముగ్గురి వివాహ మహిళలపైకి దూసుకెళ్లిన కారు. చిన్నారులకు కూడా తీవ్ర గాయాలయ్యాయి . అక్కడికక్కడే చనిపోయిన నక్కెర కంటి అమృత ఆశా వర్కర్(33) ఈమెకి భర్త ఒక కొడుకు కూతురు ఉన్నారు.చింతకుంట్ల అనిత(22) గవర్నమెంట్ హాస్పిటల్‌కు చేర్చేలోపు మార్గమధ్యలో అనిత చనిపోయింది. ఈమెకు భర్త చెన్నయ్య ఇద్దరు చిన్న పిల్లలున్నారు బాబు లోకేష్ బాబు పాప ఉన్నారు. ఎత్తపు హుస్సేనమ్మ గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ కి ఇద్దరూ ఆడపిల్లలు ఉన్నారు. పరిస్థితి విషమించడంతో అంబులెన్స్ లో మహబూబ్ నగర్ ఆస్పత్రికి తరలించారు. కారు డ్రైవర్ వంక మూతి తండకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. కారు డ్రైవరు తాగి అతివేగంగా లెఫ్ట్ సైడ్ లో ఐదు మంది మీదికి దూసుకొచ్చాడు. రోడ్ల ఏఈ అధికారి దృష్టికి రెండు మూడుసార్లు స్పీడ్ బ్రేకర్ వేయాలని గ్రామ ప్రజలు కోరడం జరిగింది అయినా ఏ మాత్రం పట్టించుకోకుండా గ్రామ ప్రజల విజ్ఞప్తి గాలికి వదిలేశారు గ్రామంలో ఊరి పొడవున ఉన్న బీటీ రోడ్డును స్పీడ్ బ్రేకర్లుగా గుర్తించి వెయ్యవలసిన అధికారులు ఏమాత్రం పట్టించు కోకుండా ప్రజల ప్రాణాలతో చెలగాట మాడి పొట్టన పెట్టుకుంటున్నారు. ఈ సంఘటనపై పూర్తి విచారణ జరిపి అధి కారులపై చట్టరీత్యా చర్య తీసుకుని చనిపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామ ప్రజలువేడుకుంటున్నారు.

పాలమూరు - రంగారెడ్డిలో ఏదుల పంప్ హౌస్ రెడీ..!

- పనులపై సమీక్షించిన సీఎం కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్
- అధికారులను అభినందించిన మంత్రి నిరంజన్ రెడ్డి

నవ తెలంగాణ- వనపర్తి

పాలమూరు రంగారెడ్డి లో ఏదుల పంప్ హౌస్ రెడీ అయ్యిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మిత సబర్వాల్ అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఏదుల పంప్ హౌస్ కార్యాలయ అధికారులతో ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మిత సబర్వాల్ వెబినార్ ద్వారా చర్చించారు. ఈ సందర్భంగా స్మితా సబర్వాల్, మంత్రి నిరంజన్ రెడ్డిలు మాట్లాడుతూ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు ఏదుల పంప్ హౌస్ డ్రై రన్ కు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఏదుల పంపింగ్ స్టేషన్ వద్ద గల 400 కేవీ విద్యుత్ స్టేషన్ ఛార్జ్ చేశారని, డిండి 400 కేవీ నుండి ఏదుల 400 కేవీ వరకు నిర్మించిన 60 కిలోమీటర్ల విద్యుత్ లైన్ చార్జింగ్ పనులు పూర్తయ్యాయన్నారు. దీంతో ఏదుల డ్రై



రన్ కు మార్గం సుగమం అయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఇంజనీర్లను రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభినందించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కీలకఘట్టానికి రంగం సిద్ధమయిందన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాలతో ఇటీవల వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సీఎం సెక్రటరీ స్మితా సబర్వాల్ ఏదుల పంపింగ్ స్టేషన్ ను సందర్శించి జులై ఆఖరు నాటికి నీరందించేలా ఏదుల పంపులు సిద్ధం చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. దీంట్లో బాగంగా శుక్రవారం ఏదుల పంపింగ్ స్టేషన్ దగ్గర నిర్మించిన 400 కేవీ సబ్ స్టేషన్ ను ఛార్జి చేయటం జరిగిందని, దీంతో పాటు డిండి 400 కేవీ సబ్ స్టేషన్ నుంచి ఏదుల పంపింగ్ స్టేషన్ వరకు నిర్మించిన 60 కిలో మీటర్ల ట్రాన్స్ మిషన్ లైన్ ను కూడ చార్జి చేయటం జరిగిందన్నారు. దీంతో ఏదుల పంపింగ్ స్టేషన్ పంపులను నడపటానికి మార్గం సుగమం అయిందన్నారు. ఈ నేపథ్యంలో త్వరలో ఏదుల పంప్ హౌస్ లో పంప్‌ల డ్రైరన్ నిర్వహిస్తామని నీటి పారుదల శాఖ సి.ఇ హమీద్ ఖాన్ వెల్లడించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఫోన్‌లో ఇంజనీరింగ్ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో సీఈ శ్రీరాం నాయక్, సీఈ లతా వినోద్, ఎస్ఈలు విజయ భాస్కర్ రెడ్డి, మానిక్య రావు, ఈఈలు రాము, రవీందర్, మహేందర్ రెడ్డి, హరి ప్రసాద్, డీఈలు సత్యనారాయణ గౌడ్, దశరథ్, విజయలక్ష్మి లు పాల్గొన్నారు.

ఘనంగా గృహ కార్మికుల దినోత్సవం



నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలో గృహ కార్మికుల ఆధ్వర్యంలో గృహ కార్మికుల దినోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడ్వకేట్ జయలక్ష్మి పాల్గొని ప్రసంగించారు. గృహ కార్మికులు కాలంతో పోటీ పడుతూ.. ఉరుకులు పరుగుల జీవితం గడుపుతున్న ఉద్యోగులకు ఇంటి పనులు చేసుకోవడం కొంచెం కష్టమేనన్నారు. అలాంటివారికి హెూం మెయిడ్ తప్పనిసరి అని చెప్పారు. సృష్టికి మహిళా అని మహిళలల్లో మార్పులు వస్తే ప్రపంచాన్ని ఏలవచ్చని చెప్పారు. ప్రతి ఇంటిలో మహిళా ఓపిక సహనం ఉండాలని, మన పిల్లలలో క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. అంటే ఇంటి యజమానురాలు సరిగ్గా ఉంటే ఇంటిలో ఎలాంటి గొడవలు కాకుండా ఉంటాయని తెలిపారు. అయితే తమకు డిమాండ్? ఉన్నా జీతం మాత్రం 7 వేల లోపే ఉంటుందని వాపోయారు. నెలకు రూ.10 వేలు ఇప్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మహిళల తరఫున కోరారు. ఏండ్లుగా ఇదే పనిలో ఉంటున్నా కుటుంబం గడవడం కష్టంగా ఉంటోందని, ఈఎస్ఐ, పెన్షన్?సౌకర్యాలు కల్పించాలని వీరికి వారాంతపు సెలవు ఇవ్వాలని డిమాండ్? చేశారు. తమతో పని చేయించుకుంటున్నారని, కానీ జీతం పెంచడం లేదని గృహ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. రోజుకి 8 గంటలకు పైగా పనిచేయించుకుంటూ చాలీచాలని జీతాలు ఇస్తున్నారని ఆగ్రహించారు. కొన్నేళ్లుగా పనిచేస్తున్న వయసు పైబడిన వారిని తీసేసి, మిడిల్? ఏజ్?వారిని పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగైతే ఓల్డేజ్?వర్కర్లు ఎలా బతుకుతారని డొమెస్టిక్ వర్కర్స్ అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేస్తోందన్నారు. ప్రభుత్వం డబుల్ బెడ్రూం ?ఇండ్లు కేటాయించాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరుతోందన్నారు. గ్రేటర్?వ్యాప్తంగా దాదాపు ఐదారు లక్షల మంది డొమెస్టిక్ వర్కర్లు ఉండగా, లక్షన్నర మందికి పైగా అసోసియేషన్‌లో సభ్యులుగా ఉన్నారని చెప్పారు. వీరంతా తరచూ సమావేశాలు ఏర్పాటు చేసుకుని సమస్యల పరిష్కారాలపై చర్చించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ కార్మికులు పాల్గొన్నారు.

వంట గ్యాస్ మోసాలు, ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ - వనపర్తి

వంట గ్యాస్ సభలలో మోసాలు చేస్తున్న ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు. వంట గ్యాస్ సరఫరాలో జరుగుతున్న మోసాలపై, అధిక చార్జీల వసూళ్లపై నాలుగు రోజులుగా అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో లబ్ధిదారులను కలుస్తూ నిజానిజాలను వెలికి తీశామని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే వంట గ్యాస్ సరఫరా చేస్తున్న జిల్లా కేంద్రంలోని మూడు ఏజెన్సీలను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకుందాం అన్నారు. వంట గ్యాసు సరఫరాలో మహా మోసం చోటు చేసుకుంటుందని అన్నారు. కేంద్రం వేసిన అధిక ధరల బరువుతో పాటు ఆటో, డోర్ డెలివరీ చార్జీలతో లౌక్యమైన మోసం జరుగుతుందన్నారు. మోసాలను అరికట్టాల్సిన అధికారులు విఫల మయ్యారని విమర్శించారు. పైగా కమిషన్లతో



పట్టించుకోకుండా ప్రజలపై అధిక భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద హెూటల్ లకు డొమెస్టిక్ సిలిండర్లు కేటాయిస్తూ, లక్షల్లో ముడుపులు తీసుకుంటున్నారని ఆరోపించారు. వనపర్తి లో ఉన్న మూడు ఏజెన్సీలకు వెళ్లి నిజ, నిజాలు బయటకు తీశామని ఆయన చెప్పారు. వనపర్తి లో ఉన్న వంటగ్యాస్ ఏజెన్సీలలో ఒకటి 12000 కనెక్షన్లు, రెండవది 22000 కనెక్షన్లు, మూడవది 35 వేల కనెక్షన్లు కలిగిన వంట గ్యాస్ ఏజెన్సీలు ప్రతినిత్యం ఆటోల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నాయని చెప్పారు. అయితే కేంద్రం ఇచ్చిన రేటు ప్రకారం 1165 రూపాయలు ఉంటే దానికి అదనంగా 40 రూపాయలు నుండి 50 రూపాయలు వరకు ఆటో చార్జి, డెలివరీ చార్జి అని ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఇలా నెలకు దాదాపు 26 లక్షలు ప్రజల నుండి అధికంగా వసూలు చేయడం దుర్మార్గమన్నారు. కేంద్రం నిర్ణయించిన సిలిండర్ ధర 1165 రూపాయలలో అన్ని చార్జీలు కలుపుకొని ఉంటాయన్నారు. ప్రజలకు అది తెలియకుండా గ్యాస్ ఏజెన్సీలు ఆటోలకు కమిషన్లు ఇవ్వకుండా కిరాయిల ఇవ్వకుండా తామే దండుకుంటూ అధికారులకు అమ్యామ్యాలు ఇస్తూ, ఆటో వారితో అధికంగా వసూలు చేపిస్తూ మోసం చేస్తున్నారని విమర్శించారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఈ ఏజెన్సీలపై తగు చర్యలు తీసుకోవాలని, చర్యలు తీసుకోని అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని అఖిల పక్ష ఐక్య వేదిక ఆధ్వర్యంలో కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులు జానంపేట రాములు, రమేష్, బొడ్డుపల్లి సతీష్, మెంటేపల్లి రాములు, సుదర్శన్ రెడ్డి, జంగయ్య, పాల్గొన్నారు.

ఘనంగా పట్టణ ప్రగతి దినోత్సవం..,



నవ తెలంగాణ- కొత్తకోట

వాళ్ళది మాటల ప్రభుత్వం మాది చేతల ప్రభుత్వం పిరమైన పీఎం మోడీ ప్రియమైన సీఎం కేసీఆర్, భారత దేశంలో వ్యవసాయ రంగంలో 98లక్షల ఎకరాలు సాగు అవుతుందని తెలంగాణ రాష్ట్రం ఒక్కటే వ్యవసాయ రంగంలో 56 లక్షల ఎకరాలు సాగు అవుతుందని అన్నారు. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రము వ్యవసాయ రంగంలో నంబర్ వన్ ఉండేదని ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్ అయిందని అన్నారు. శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న పట్టణ ప్రగతి ఉత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా పోలీస్ స్టేషన్ సమీపంలో 30లక్షలతో సంత బజార్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపాలిటీ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 114 కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. అలాగే ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా మంజూరైన చెక్కులను కూడా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలో ఇప్పటి వరకు 12వేల కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందజేశానని, 65వేల మందికి రైతు బంధు కింద 12 కోట్లు ఉచితంగా ప్రభుత్వం అందించిందని తెలిపారు. ఒకప్పుడు పాలమూరు అంటే వలస జిల్లా అనే నానుడి ఉండేదని ఇప్పుడు అదే పాలమూరు కు వలసలు వస్తున్నారని



అన్నారు. లబ్ధిపొందిన ప్రతి కుటుంబం రానున్న ఎన్నికల్లో గుర్తుపెట్టుకోవలని కోరారు. అనంతరం మెప్మా సిబ్బందికి దశాబ్ది ఉత్సవాల ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, తహశీల్దార్ బాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ జయమ్మ, కౌన్సిలర్లు ఖజమైనోద్దీన్, రామ్మోహన్ రెడ్డి, తిరుపతయ్య, పద్మ అయ్యన్న, సంధ్య రవీందర్ రెడ్డి, మహేశ్వరి రాములు యాదవ్, కొండారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మిషేక్, వహీద్, వసీం, అద్వానీ, పామపురం సింగిల్ విండో అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సుభాష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూర్, ,అమరచింత పట్టణాలలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించి గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రంగోలి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది, అనంతరం పారిశుద్ధ కార్మికులు, మున్సిపల్ శానిటేషన్ కార్మికులకు, మహిళా సంఘాల నాయకులకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ కమిషనర్ , కమిషనర్ నాగరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు ,కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమరచింత : పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం నందు జాతీయ పతాకా ఆవిష్కరణ అనంతరం పుర వీదులకుండా ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు, అంగన్వాడీ టీచర్లు ,మహిళా సంఘ ఆర్పీలకు ,ఆశ కార్యకర్తలకు సన్మానించి ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణం గౌడ్,



వైస్ చైర్మన్ జి.ఎస్. గోపి, మునిసిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజా, మున్సిపల్ కౌన్సిలర్లు ,కోఆప్షన్ సభ్యులు ,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : పెబ్బేరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణ ప్రగతి ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశానుసారం మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో మహనీయులకు నివాళులర్పించి మున్సిపల్ కార్యాలయం నుండి పట్టణ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తా వరకు పట్టణ ప్రగతి ర్యాలీ నిర్వహించిన అనంతరం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పట్టణ ప్రగతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న వారికి ప్రసంశ పత్రాలు అందించిన అనంతరం మున్సిపల్ పాలక వర్గం ఏర్పాటు చేసిన విందులో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ వైస్-చైర్మన్ కర్రెస్వామి కమిషనర్ ఆదిశేషు, మున్సిపల్ కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్,సువర్ణ వెంకట రాములు, గోపిబాబు,రామకృష్ణ,ఎల్లస్వామి, చిన్న ఎల్లారెడ్డి,అశ్విని సత్యనారాయణ,పద్మ వేణు యాదవ్,సుమతి ఎల్లయ్య యాదవ్, రమేష్ నాయుడు,మేనేజర్ గణేష్ బాబు,వైద్యఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది,మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలి

- వనపర్తి ప్రజా వైద్యశాల డైరెక్టర్ డాక్టర్.మురళీధర్



నవతెలంగాణ - వనపర్తి

నూతన ఉత్తేజంతో విద్యా సంవత్సరంలోకి అడుగుపెడుతున్న విద్యార్థులు విద్యారంగంలో రాణిస్తూనే, అక్కడ నెలకొనే సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని ప్రముఖ వైద్యుడు, ప్రజా వైద్యశాల డైరెక్టర్ డాక్టర్ మురళీధర్ సూచించారు. విద్యార్థి ఫెడరేషన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన విద్యా సంవత్సరంలోకి అడుగుపెడుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్వాగతం పలుకుతూ పోస్టర్లను వనపర్తి ప్రజా వైద్యశాల డైరెక్టర్ డాక్టర్.మురళీధర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్.మురళీధర్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది లు మాట్లాడుతూ కొత్త ఉత్తేజంతో తరగతులకు విద్యను అభ్యసించడానికి హాజరవుతున్న విద్యార్థులు ఈ ప్రపంచాన్ని మార్చాలంటే శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటేనని నూరు పూలు వికసించెలా,వెయ్యి ఆలోచనలు సంఘర్షించాలని,ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలకు,నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతరేకంగా నూతన ఉత్తేజంతో విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కుమార్, శరత్, మహేష్ తదితులున్నారు.

పోషకాహార కిట్ పంపిణీ



నవతెలంగాణ- వీపనగండ్ల

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని వీపనగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు పోషకార కిట్ మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ పంపిణీ చేశారు. పంపిణీ చేశారు అర్హులైన గర్భవతులకు ఒకటవ కిట్ 14 వ వారం నుంచి 26 వారంలోప ల ప్రాథమిక ఆసుపత్రిలో డాక్టర్ గారి నుంచి రెండవ కిట్టు జిల్లా ఆస్పత్రి గైనకాలజిస్ట్ ద్వారా పొందగలరని సూచించారు న్యూట్రిషన్ కిట్ ప్రాముఖ్యత గురించి గర్భిణీలకు వచ్చే రక్తహీనత అరికట్టడానికి వారి పోషకాహార మెరుగుపరచడానికి ఉపయోగ పడుతుంది అన్నారు కిట్టులోని పోషకాలు హార్లిక్స్ ఐరన్ సిరప్, ఖర్జూరం, నెయ్యి, పల్లి చికి మరియు పప్పు ,బిస్కెట్స్ ఉంటాయని ఈ అవకాశాన్ని గర్భవతులందరూ సద్వినియోగించుకోవాలని సూచించారు.

రాష్ట్ర ఉత్తమ గ్రామపంచాయతీల మల్టీ వర్కర్లకు అవార్డు



నవతెలంగాణ - తిమ్మాజీపేట

మురికి కాల్వలో ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం వీధులలో ఎక్కడ చెత్త కనపడనీయకుండా వేరువేయడం ఏ పని చెప్పిన అలుపెరుగకుండా పనిచేసే గ్రామపంచాయతీ వర్కర్ బుచ్చన్న రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీ వర్కర్ గా అవార్డు అందుకుని అభినందనలు పొందాడు. వివరాలు నాగర్కర్నూల్ జిల్లా మండలంలోని తిమ్మాజిపేట, పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో పంచాయతీ వర్కర్ గా సైదమ్మ, బుచ్చన్న విధులు నిర్వహిస్తున్నారు. సర్పంచ్ గాని గ్రామపంచాయతీ కార్యదర్శి గాని ఏ పని చెప్పినా తూచా తప్పకుండా చేయడంతో వారికీ అవార్డులు తెప్పించింది. గ్రామపంచాయతీ వర్కర్లగా గ్రామాల్లోని వీధులలో మురికి కాలువలను శుభ్రం చేస్తూ రోడ్డుపైన పంచాయతీ కార్యాలయం సమీపంలో గాని ఎక్కడ ఎలాంటి చెత్త కనపడనీయకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తూ గ్రామ ప్రజల నుండి రాష్ట్ర స్థాయి అధికారుల వరకు మన్ననలు పొందరు దీంతో మంచి గ్రామపంచాయతీ వర్కర్లుగా పేరు తెచ్చుకున్నారు. గ్రామస్థాయి నుండి మండలానికి మండలాధికారులు జిల్లా రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. గురువారం హైదరాబాదులో జరిగిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్లు రవీందర్రావు రామారావు వారికీ శాలువలు కప్పి అవార్డులను అందజేశారు. అలాగే కోడిపర్తి అప్పజిపల్లి బావాజీ పల్లి తిమ్మాజిపేట బుద్ధ సముద్రం హేమ్ల నాయక్ తండ గ్రామ పంచాయతీల నుండి వర్మి కంపోస్టును హైదరాబాదులోని ఎగ్జిబిషన్ ఫాల్స్ లో ప్రదర్శించారు. రాష్ట్రస్థాయిలో వచ్చేలా కృషి చేసిన ఎంపీడీవో కరుణశ్రీ ఎంపీఓ బ్రహ్మాచారి సర్పచులు వేణుగోపాల్ గౌడ్ బాలరజ్ పంచాయతీ కార్యదర్శులు రాఘవేందేర్, జయవర్ధన్ రెడ్డి అభినందించారు.

వృద్ధులకు కంటి చికిత్స

నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ కౌన్సిలర్, సామాజికవేత్త మంద అక్కమ్మ పెబ్బేరు మండలంలోని వివిధ గ్రామాలలో కంటి చూపు సరిగా కనిపించకుండా ఉండిన వారికి ఆపరేషన్ చేయించారు. వారి జీవితాల్లో వెలుగు నింపిన గొప్ప సామాజిక సేవకురాలు మంద అక్కమ్మ . ఈసందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు మంద అక్కమ్మ సామాజిక సేవను అభినందిస్తూ ఆమెకు ధన్యవాదాలు తెలిపారు.

నేటి నుంచి పాలీసెట్ ధ్రువపత్రాల పరిశీలన

నవతెలంగాణ -బిజినేపల్లి



పాలిసెట్ ప్రవేశాలకు నిర్వహిస్తున్న కౌన్సిలింగ్‌లో భాగంగా ఆన్లైన్లో స్లాట్‌బుక్ చేసుకున్న విద్యార్థులకు నేటి నుంచి 19వరకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలన జిల్లా పాలెంలో శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరుగుతుందని పాలిసెట్ జిల్లా కో-ఆర్డినేటర్ పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.విద్యారాణి శుక్రవారం విడుదల చేసి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్లాట్ బుకింగ్‌లో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌కు ఈ కేంద్రాన్ని ఎంచుకున్న విద్యార్థులు తమ విద్యార్హతలు గల ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తోపాటు రెండు సెట్లు జిరాక్స్ పత్రాలతో హాజరు కావాలని తెలిపారు. సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌కు హాజరయ్యే విద్యార్థులు పాలిసెట్ ర్యాంకుకార్డు, పాలిసెట్ హాల్ టికెట్, ఆధార్‌కార్డు, ఎస్-ఎస్‌సీ లేదా సమాన విద్యార్హత క్వాలిఫైయింగ్ సర్టిఫికెట్, నాలుగు నుంచి పదోతరగతి వరకు బోనఫైడ్ సర్టిఫికెట్స్, కుల ధ్రువీకరణ పత్రం, టీసీ, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఈ డబ్ల్యూఎస్ సర్టిఫికెట్‌లను తీసుకుని స్లాట్ బుకింగ్‌లో ఇచ్చిన సమయం ప్రకారం పాలిసెట్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కేంద్రానికి హాజరుకావాలని కో-ఆర్డినేటర్ ఎస్ విద్యారాణి, ప్రిన్సిపాల్ తెలియజేశారు.

కాంగ్రెస్‌లో చేరిక..



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులలో ఒకరైన అడ్వకేట్ గంగాపురం రాజేందర్ శుక్రవారం జిల్లా డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ జి. రాజేందర్ మాట్లాడుతూ.. అచ్చంపేట నియో జకవర్గంలో 2001 నుంచి నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా ఉండి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెండసార్లు, రాష్ట్ర కార్యదర్శి వరకు ఒక ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గంలో ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీనీ స్థాపించి ఆహర్నిశలు పార్టీ అభివృద్ధకి పాటుపడినట్లు తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రణాళికా బద్ధంగా కార్యాచరణతో ముందుకెళున్నామని తెలిపారు. మాజీ జెడ్పీటీసీ సభ్యులు భీముడునాయక్‌తోపాటు వివిధ మండలాల నుంచి దాదాపు200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

బీసీకులవృత్తిదారుల దరఖాస్తుగడువు పొడగించాలి



నవతెలంగాణ- వంగూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులవృత్తిదారుల దరఖాస్తు స్వీకరణ గడవు తేదీని పొడగించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చింతకుంట్ల నిరంజన్ ఆధ్వర్యంలో తాసిల్దార్ రాజునాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 20 వరకు గడవు ఉండడంతో ఇప్పటివరకు కొంత వృత్తిదారులు ఆదాయం, కులధ్రువీకరణ పత్రాలు తీసుకోకపోవడం, సుదీరా ప్రాంతాలైన అన్నారం, పోతారెడ్డిపల్లి, జాజాల, ఉల్పర గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఈ నెల 30 వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు భగవంత్‌కుమార్, పరశురాములు, వివిధ కులసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాల్లో అధిక వసూలు చేయొద్దు

- తాసిల్దార్ కిష్టియానాయక్

నవతెలంగాణ- బల్మూరు

మండల కేంద్రంలోని మీసేవ కేంద్రాలు ఇతర ఇంటర్నెట్ కేంద్రాలలో వినియోగదారుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయొద్దని తాసిల్దార్ కిష్టియా నాయక్ ఆయా మీసేవ ఇంటర్నెట్ నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన వివిధ గ్రామాల ప్రజలు మీసేవ ఇతర కేంద్రాల వద్ద అధిక ధరలు వసూలు చేస్తున్నారని తాసిల్దార్ దృష్టికి తేవడంతో తనిఖీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మీసేవ కేంద్రాల వారు సహకారంలో లబ్దిదారులకు సర్టిఫికెట్లు అందజేయడంలో జాప్యం చేయొద్దని అలాగే అధిక ధరలు వసూలు చేయొద్దని మీసేవ నిర్వాహకులకు హెచ్చరించారు. ఈ మండల కేంద్రంలోని మీ సేవ కేంద్రాలతో పాటు ఇంటర్నెట్ జిరాక్స్ సెంటర్లను పరిశీలించారు.

పురుగుల మందు తాగి మహిళ మృతి

కోడేరు : మండల పరిధిలోని పసుపుల గ్రామంలో పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని పసుపుల గ్రామానికి చెందిన తరుణ్, కోడేరు గ్రామానికి చెందిన బాలమణి (19) వీరిద్దరూ 8 నెలల క్రితం ప్రేమించుకుని ఇంట్లో నుంచి వెళ్లిపోయి కులాంతర వివాహం చేసుకున్నారు. బాలమణి మూడు నెలల గర్భిణి కావడంతో గతకొన్ని నెలల క్రితం పసుపు గ్రామానికి చేరుకుని ఇంట్లో నివసిస్తున్నారు. గతకొన్ని రోజులుగా కట్నం తేవాలంటూ అత్తామామలు, భర్త వేధింపులు పెట్టడంతో పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో నాగర్‌కర్నూల్ ఆస్పత్రికి తరలించగా అక్కడినుంచి మెరుగైన వైద్య కోసం హైదరాబాదుకు తరలించారు. అక్కడే గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. అయితే మృదేహాన్ని పసుపుల గ్రామానికి తీసుకురావడంతో విషయం తెలుసుకున్న బాలమణి కుటుంబీకులు, బంధువులు పసుపుల గ్రామానికి చేరుకుని భర్త ఇంటిముందు తమకు న్యాయం చేయాలంటూ ధర్నాకు దిగారు. దీంతో కొల్లాపూర్ సీ ఐ యాలాద్రి కోడేరు ఎస్సై శేఖర్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. వరకట్నం వేధింపుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ యాలాద్రి, ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

కందనూలు: జిల్లా కేంద్రంలోని పురపాలక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్స వాలు అంబరానంటాయి. వేడుకల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని పురపాలక శాఖ కార్యాలయం నుంచి అంబేద్కర్‌చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర పాఠశాల ఆవరణలో మానవహారం నిర్వ హించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ కల్పనా భా స్కర్‌గౌడ్ జెండావిష్కరించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్లో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తులను అందజేశారు. అదేవిధంగా సిబ్బంది కి ప్రశంసా పత్రాలను అందజేశారు. అంతకుముందు ఆర్డీవో చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నాగమణి, మున్సిపల్ చైర్మన్ కల్పనా భాస్కర్‌గౌడ్, వైస్‌చైర్మన్ బాబురావు, కమిషనర్ జయంత్ కుమార్‌రెడ్డి, మేనేజర్ యాదయ్య, ఏఈ ప్రశాంత్ తోపాటు మున్సిపల్ సిబ్బంది మెప్మా పాల్గొన్నారు.



సమన్వయంతో పని చేయాలి

- ఎంపీపీ సామ మనోహర

నవతెలంగాణ- కల్వకుర్తి

మండలంలో అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపీపీ సామ మనోహర కేశవులు అన్నారు. మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్ర మాలపై ఆమె సమీక్ష జరిపారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా లలో చేపట్టే సంక్షేమ పథకాలను నిజమైన లబ్దిదారులకు అందే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు కలిసి పనిచేస్తేనే గ్రామాలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతాయని అన్నారు. అనంతరం మండలంలో చేపట్టనున్న వివిధ కార్యక్రమాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్, వైసీపీ కొండూరు గోవర్ధన్, వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



రెండోవిడత ఓటర్ జాబితా పకడ్బందీగా చేయాలి

- కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవ తెలంగాణ- కందనూలు

పకడ్బందీగా రెండో విడత ఓటర్ జాబితా రూపొందించాలని, ఇంటింటి సర్వే ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించి ఓటర్ల ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని, ఓటర్ జాబితానుండి తొలగించిన ఓటర్ల వివరాలను పున: పరిశీలించాలని కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నియోజకవర్గ ఓటర్ల జాబితా సన్నద్ధతపై బీఎల్‌వోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు బూతుల వారీగా అవసరమైన సన్నద్ధత కార్యక్రమాలను పకడ్బందీగా పూర్తిచేయాలని, ఎన్నికల నిర్వహణ ప్రణాళికతయారు చేసుకోవాలని, రాబోయే అసెంబ్లీ ఎన్నిక నిర్వహణకు రెండవ విడత ఓటర్ నమోదు కార్యక్రమం కోసం బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే జూన్ 23 లోగా పూర్తి చేయాలనీ, బూత్ స్థాయి అధికారులు ప్రతి రోజూ పర్యవేక్షించాలని, ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి సర్వే నిర్వహించి పోలింగ్ కేంద్రాల వారీగా ఉన్న ఇండ్ల సంఖ్య, సర్వే చేసిన ఇండ్లు, కొత్తగా నమోదు చేయాల్సిన ఓటర్లు, శాశ్వతంగా తొలగించిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు, చని పోయిన వారి వివరాలు, (డెత్ సర్టిఫికేట్ తప్పని సరిగా ఉండాలి) ఇల్లు మరీనా వారి వివరాలు ఓటరు కార్డులో సవరణలు మొదలగు అంశాలపై నివేదికలను తప్పనిసరిగా ఈఆర్‌వో నెట్ ద్వారా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితా ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పకడ్బందిగా నిర్వహించి ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలు, వారికి అందించిన నోటీసులు, తదితర పూర్తి సమాచారం సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఓటరు జాబితా సవరణలో వచ్చిన దరఖాస్తులు, వాటిపై తీసుకున్న చర్యలపై బూత్ లెవెల్ అధికారులతో పూర్తి సమాచారం ఉండాలన్నారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే ద్వారా సేకరించిన వివరాలను బీఎల్‌వో యాప్‌లో నమోదు చేయాలన్నారు. నాగర్‌కర్నూలు నియోజకవర్గం పరిధిలో ఓటర్ల తొలగింపు వాటి వివరాలను మరోసారి ధృవీకరించాలని సూచించారు. క్షేత్రస్థాయి ధృవీకరణ ప్రక్రియపై నివేదిక తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గంలో 259 పోలింగ్ కేంద్రాలు 2లక్షల11 వేల 88 ఓటర్లు ఉన్నారని, అందులో 1,06055 పురుషులు 1,05230 మహిళా ఓటర్లు ఉన్నారన్నారు. 5.1.2022 నుంచి 5.1.2023 వరకు తొలగించిన 5,750 ఓటర్లలో 5,370 పునరావృతమైన ఓటర్లు కాగా, 337 మరణించగా, 39 ఓటర్ల ఇతర నియోజకవర్గాలకు బదిలీ చేసుకున్న ఓటర్లు కాగా, 6.1.2023 నుంచి 16.06.2023 వరకు ఫామ్ 6 ద్వారా కొత్త ఓటర్ల నమోదుకు 2120 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఫామ్ 7 ద్వారా ఓటర్ల తొలగింపుకు 79 దరఖాస్తులు వచ్చాయని, ఫామ్ 8 ద్వారా ఓటర్ కరెక్షన్ల కోసం 2821 దరఖాస్తులు వచ్చాయన్నారు. నూతన ఓటు నమోదుకు ఫామ్ 6 ద్వారా వచ్చిన 1580 దరఖాస్తులను ఇప్పటివరకు ఆమోదం చేయడం జరిగిందన్నారు. ఓటరు జాబితాలో ఒక ఇంటిలో 6 కంటే అధికంగా ఓట్లు ఉంటే ప్రత్యేకంగా పరిశీలించి ధృవీకరించాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఓటు హక్కుకల్పనకోసం చేసిన ప్రత్యేక కార్యక్రమాలను వివరించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాల వివరాలను సమర్పించాలని, పోలింగ్ కేంద్రాలలో ఉన్న మౌళిక వసతులు, దివ్యాంగుల కోసం చేసిన ఏర్పాట్లు, తాగు నీటి సౌకర్యం, విద్యుత్, టాయ్లెట్ సౌకర్యం ఉన్నదా లేదా పరిశీలించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు ఎవరికి మినాహాయింపు లేదని, ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి అందజేసే రెమినరేషన్ను వెంటనే విడుదల చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వెంకటలక్ష్మి, పాల్గొన్నారు



ఇళ్ల స్థలాల పంపిణీ జీవోను పునరుద్ధరించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పర్వతాలు

నవ తెలంగాణ -కందనూలు

నిరుపేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఇండ్ల స్థలాల పంపిణీ జీవోను పునరుద్ధరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బొందలపల్లిలో ప్రజాసమస్యలపై ప్రజా సంఘా ల పోరాట వేదిక ఆధ్వర్యంలో సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ కేంద్రాలలో కొన్ని గ్రామాల్లో డబల్ బెడ్‌రూమ్ ఇల్లు కట్టించి న పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం డబల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో ఇండ్లస్థలాల పంపిణీ జీవోను రద్దు చేసిందని దానిని వెంటనే పునరుద్ధరించాలని విజ్ఞప్తిచేశారు. జిల్లాలో ప్రభుత్వం కొన్నిగ్రామాల్లో ఇండ్ల పట్టాలిచ్చి మళ్లీ తీసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో వందల ఎకరాల భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉందని, ఆ భూములలో పేదలకు ఇళ్లస్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి ద్వారా అర్హులైనవారికీ మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశార. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల పోరా ట వేదిక నాయకులు అశోక్, సుభాష్, శ్రీశైలం, నాగరాజు, కురుమయ్య, శివరాం, తదితరులు పాల్గొన్నారు.



సమీకృత కలెక్టరేట్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

- కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవతెలంగాణ- కందనూలు

నూతన కలెక్టరేట్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రత అందరి బాధ్యత పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. సమీకృత కలెక్టరేట్‌లో శానిటేషన్, భద్రత, ఎలక్ట్రిసిటీ తదితర అంశాలపై శుక్రవారం అదనపు కలెక్టర్ మోతీలాల్‌తో కలిసి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలెక్టరేట్ పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యాలయ భద్రత కోసం అవసరమైన 70 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యాలయ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకునేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. చెత్తాచెదారం పరిసర ప్రాంతాల్లో వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కిటికీలో నుంచి ఆహార పదార్థాలను చెత్తను బయటకు వేస్తే సంబంధిత శాఖ అధికారుల చేతనే క్లీన్ చేయిస్తానని కలెక్టర్ హెచ్చరించారు. అధికారుల కార్లను వెనక వైపు ఉన్న పార్కింగ్ స్థలంలోనే ఆపాలన్నారు. గార్డెన్ మొక్కల పరిరక్షణకు డీఆర్డీఏ నుంచి సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన సిబ్బందిని నియమించాలన్నారు. విద్యుత్ ఇంటర్నెట్ తదితర సౌకర్యాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. శాఖలవారీగా నాలుగో తరగతి ఉద్యోగస్తుల వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బీసీలకు లక్షా రూపాయలు వర్తింపచేయాలి

నవతెలంగాణ -కందనూలు

బీసీలందరికీ లక్షా రూపాయలు వర్తింపచేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా కన్వీనర్ డి.అరవింద్ చారి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 14 కులాలతోపాటు బీసీ జాబితాలోని 130 కులాలకు లక్ష రూపాయల సాయం పథకాన్ని అమ లు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ జాబితాలోని పద్మశాలి, ముదిరాజ్, గౌడ, ఈడిగ, గొల్ల, కురుమ, వాల్మీకి, బలిజ కులాలందరికీ లక్షా వర్తింపజేయాలన్నారు. మిగతా కులాలకు అమలు చేయకపోతే బీఆర్ఎస్ బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 20 చివరి తేదీ కావడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్వో ఆఫీసులో జనాలు అధిక సంఖ్యలో ఉన్నందున సమయం సరిపోవడం లేదని, గడువు ఎలక్షన్ కోడ్ వరకు పెంచాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి లక్షా రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ కార్పొరేషన్‌కు వందకోట్ల రూపాయలు విడుదల చేస్తే అది ఏ మూలకు సరిపోదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 62 లక్షల మంది బీసీ కుటుంబాలు ఉంటే అందరికీ సబ్సిడీ రుణాలు ఇవ్వడానికి పదివేల కోట్ల రూపాయల అవసరం ఉంటుందన్నారు. బీసీ బందు పథకాన్ని అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాళ్ల నిరంజన్, రామ్‌చందర్, రాజు, భీముడు, గోవర్ధన్, శ్రీనివాసులు, అశోక్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.



అవగాహనతోనే కుష్టు నివారణ

- రాష్ట్ర వైద్యఅధికారి సంతోషి లత

నవతెలంగాణ -బల్మూరు

అవగాహనతోనే కుష్టువ్యాధిని నివారించొచ్చని, అంటరానివారుగా చూడొద్దని రాష్ట్ర కుష్టు వ్యాధి శాంపిల్ సర్వే వైద్య అధికారి సంతోషి లత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టి వ్యాధిగ్రస్తుల రికార్డులను తనిఖీచేసి అనంతరం వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చర్మంపై మొద్దువారిన గోధుమ రంగు మచ్చల, ఎరుపు రంగు మచ్చలు కనిపించినట్లయితే వాటిని ప్రాథమిక దశలోనే ఎండీటీ (మితి డ్రై థెరపీ) ద్వారా ప్రాథమిక చికిత్స అందించినట్లయితే రోగికి అంగవైకల్యం ఏర్పడకుండా చూడొచ్చని తెలిపారు. వైద్యసిబ్బంది ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని వ్యాధిగ్రస్తులను ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇస్తూ వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఎండీటీ చికిత్స ద్వారా ఎలాంటి ఇబ్బంది లేకుండా కుష్టువ్యాధిగ్రస్తులను నయం చేయవచ్చని తెలిపారు. వైద్యసిబ్బంది వ్యాధిగ్రస్తులను గమనించి సకాలంలో వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీ ఏమోసు సుకుమార్‌రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ రాజశేఖర్, నర్సింహరెడ్డి, అరుణ, ఏపీ పీహెచ్‌సీ డాక్టర్ ప్రశాంతి, వైద్యాధికారి తారాసింగ్ కుమార్, చారి సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఈవీఎం గోదాంల తనిఖీ



నవ తెలంగాణ- కందనూలు

ఈవీఎం గోదాం భద్రతలో అశ్రద్ధ తగదని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పి ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోదాంను కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. మోతిలాల్‌తో కలిసి తనిఖీ చేశారు. ముందుగా నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి మహారాష్ట్రకు తరలించే 12 ఈవీఎంల ప్రక్రియను పరిశీలించారు. సీసీ కెమెరా గదిలోకి వెళ్లి కెమెరా పనితీరును పరిశీలించారు. కొత్తగా వచ్చిన వీవీ ప్యాడ్స్‌ను తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీచేసి రిజిస్టర్‌లో సంతకాలు చేశారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ.. సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారా? లేదా? సీసీ కెమెరా పనిచే స్తున్నదా లేదా అన్నది నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ముందస్తు అనుమతి లేనిదే ఎవరినీ అనుమతించరాదన్నారు. అనంతరం ఉన్నతాధికారులకు నూతనంగా నిర్మించే గృహసముదాయాల భవనాన్ని పరిశీలించారు. చివరి దశలో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు బ్లాకుల్లో ఎనిమిదిమంది జిల్లా అధికారులకు త్రిబుల్ బెడ్‌ర్రూం వసతితో నిర్మించే భవనాల పనులను వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఈవీఎం గోడౌన్ నేషనల్ హైవే రోడ్డులో పోతున్న సందర్భంగా కొత్త ఈవీఎం గోదాంను నిర్మించే స్థలాన్ని పరిశీలించారు. కలెక్టర్‌తోపాటు అదనపుకలెక్టర్ ఎస్ మోతిలాల్ ఎన్నికల విభాగం సూపరిండెంట్ జాకీర్ అలీ, ఎలక్షన్ విభాగం సిబ్బంది కరుణాకర్, కలెక్టర్ పీఎస్ ఖాజామైనుద్దీన్ తదితరులు ఉన్నారు.

1500 కిలోల నల్లబెల్లం పట్టివేత

- వ్యక్తి అరెస్టు, పరారీలో డ్రైవర్
- ఎక్సైజ్ శాఖ ఎస్సై బాలరాజు



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

నిషేదిత నాటు సారా తయారీకి వినియోగించే 1500 కిలోల నల్ల బెల్లాన్ని త రలిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని అశోక్ గూడ్స్ వాహనాన్ని స్వాధీనపర్చుకున్నట్లు ఎక్సైజ్ శాఖ ఎస్సై బాలరాజు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అచ్చంపేట పరిధిలో రూట్‌వాచ్ నిర్వహిస్తుండగా ఎద్దుమిట్ట తాండా గ్రామస్తులైనా తులసీరాం, గూడ్స్ వాహన డ్రైవర్ లాలు తమ అశోక్‌లీలాండ్ గూడ్స్ వాహనంలో నిషేదిత నాటుసారా తయారీకి ఉపయోగించే 50 బ్యాగుల నల్లబెల్లం 1500 కిలోలు, 4 బ్యాగుల ఆలం 200 కిలోలు తరలిస్తుండగా ఎద్దుమిట్ట తాండ సమీపంలో రైడ్ చేసి పట్టుకున్నట్లు తెలిపారు. వాహన డ్రైవర్ సరఫరా చేస్తున్నా లాలు వాహనాన్ని అక్కడే వదిలివేసి పారిపోగా తులసీరాంను అరెస్టుచేసి గూడ్స్ వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసునమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. ఎస్సై సతీష్‌కుమార్, సిబ్బంది ఆంజనేయులు, పరమేష్ పాల్గొన్నారు.

అధ్వానంగా అంబేద్కర్ భవనం



నవ తెలంగాణ -అచ్చంపేట రూరల్

పట్టణంలో ఉన్న అంబేద్కర్ భవన్ దుస్థితి చూస్తే బాదేస్తుందని బీజేపీ నేత సతీష్ మాదిగ అన్నారు. శుక్రవారం పట్టణ ప్రగతిలో భాగంగా పట్టణంలోని అంబేద్కర్ భవన్ ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ని బీజేపీ నేతలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ భవన్ దుస్థితి చూస్తే బాదేస్తుందని దుస్థితిలో అంబేద్కర్ భవనం ఉండటం నిజంగా సిగ్గుచేటు అని అన్నారు. 2021 మున్సిపల్ ఎన్నికల్లో దళితుల ఓట్లు దండుకోవడం కోసం మున్సిపల్ మంత్రి కేటీఆర్‌తో 5 కోట్లతో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రానికి శిలాఫలకం చేసి, రెండు సంవత్సరాలు గడుస్తున్నా తట్టెడు మన్ను తీయని స్థానిక ప్రజాప్రతినిధులు ఇంతటి దౌర్భాగ్య స్థితిలో ఈ భవనాన్ని ఉంచటం చాలా బాధాకరమని బీజేపీ నేత సతీష్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 24లోగా భవనాన్ని బాగుచేసి స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఇక్కడే చర్చకు రావాలని సతీష్ మాదిగ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు మాంగ్యానాయక్, చందులాల్‌చౌహాన్, రామ్ యాదవ్, అమర్, ఆంజనేయులు, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

చెంచులకు ఉచిత వైద్య శిబిరం



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ఐటీడీఏ శాఖ సహకారంతో జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు చెంచులకు ప్రత్యేకంగా ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు డివిజన్ ఉప మలేరియా అధికారి కే. అశోక్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం అచ్చంపేట మండలంలోని అక్కారం, దండ్యాలం తాండాలలో నివసిస్తున్న చెంచులకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటుచేసి ఉచితంగా 63మందికి వైద్యపరీక్షలు చేసిమందులు ఇవ్వడమే కాక చెంచులకు వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం పండ్లు, బిస్కట్లు, భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజీవ్, ఐటీడీఏ అధికారి సేవ్యా నాయక్, ఉమాభారతి, లక్ష్మి, కల్పన, రవీందర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ

కొల్లాపూర్ రూరల్: మండలంలోని ఎర్రగట్టు బొల్లారంలో 80మంది లబ్ధిదారులకు శుక్రవారం ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ బీరం హర్షవర్ధన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ సాధనే లక్ష్యంగా అహర్నిషలు శ్రమిస్తున్నరని అన్నారు. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు మంజూరుచేసి అభివృద్దే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుం దన్నారు. ఎమ్మెల్యేపాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4
శనివారం 17 జూన్ 2023

లా-సెట్‌లో విద్యార్థి ప్రతిభ



గట్టు : కేటీదొడ్డి మండలం ఎర్సన్దొడ్డి గ్రామానికి చెందిన బజారి, మహేశ్వరీ దంపతుల కుమారుడు బ్రహ్మమేష్ తెలంగాణ లా -సెట్ ఎంట్రన్స్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 37 వ ర్యాంకు సాధించాడు. బీసీ కళాశాల హాస్టల్‌లో ఉంటూ విద్యార్థి ర్యాంకు సాధిం చడం పట్ల పలువురు అభిన ందించారు. మారుమూల గ్రామంలో ఉంటూ పేదకుటుంబంలో పుట్టి ఉన్నత చదువులకు హైదరాబాద్‌కు వెళ్లి బీసీ హాస్టల్ ఉంటూ కష్టపడి చదివి ర్యాంకు సాధించిన విద్యార్థిని గ్రామస్తులు అభినందించారు.

కలెక్టర్‌కు వినతి



గట్టు : మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో సీట్లు పెంచాలని కోరుతూ ఎంపీపీ విజయకుమార్ శుక్రవారం కలెక్టర్ వల్లూరు క్రాంతికి కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. గట్టు మండలం చాలా పెద్ద మండలంఅని, ఈ మండలంలోని 27 గ్రామ పంచాయతీలు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యలో వెనుకబడిన గట్టు మండలం అని తెలిపారు. కొన్ని గ్రామాల్లో ఐదో తరగతి, మరికొన్ని గ్రామాల్లో ఏడవ తరగతి వరకు పాఠశాలలున్నాయని,గ్రామాల నుంచి ఇతర గ్రామాలకు వెళ్లి చదువుకోవాలంటే బస్సు సౌకర్యాలు లేక మధ్యలో బడులు మానేసి విద్యార్థులు పంటపొలాలకి వెళ్తున్న పరిస్థితులు లేకపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కస్తూర్బా పాఠశాల ఉంటే ఎంతో కొంత డ్రాప్ అవుట్ కానట్లు పిల్లలు చదువుకుంటారని ఎంపీపీ కలెక్టర్‌ను కోరారు. కస్తూర్బా పాఠశాలలో సీట్లు పెంచాలని వినతిలో పేర్కొన్నారు. అలాగే గట్టు మండలంలోని ఎల్లందొడ్డి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఐదో తరగతికి మాత్రమే ఉన్నదని, ఈ గ్రామంలో ఐదో తరగతి వరకు చదివి విద్యార్థులు ఆరో తరగతికి మాచర్ల, గట్టుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మాచర్ల పాఠశాలకు వెళ్లలంటే నాలుగు కిలోమీటర్లు గట్టుకు వెళ్లడానికి నాలుగు కిలోమీటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు రోజు కాలినడకే శరణ్యం. దీంతో మధ్యలో కొందరు విద్యార్థులు చదువు మానేసి పొలం పనులకు వెళ్లే పరిస్థితి లేకపోలేదు. ఈ విద్యా సంవత్సరం ఏడో తరగతి వరకు పె ంచాలని ఎల్లం దొడ్డి సర్పంచ్ రాధిక గోవిందు కలెక్టర్ వల్లూరు క్రాంతికి వినతిపత్రం అందజేశారు .

కార్మికులకు వైద్య పరీక్షలు



ఉట్కూర్: కార్మికశాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగంలో పని చేస్తూ లేబర్‌కార్డు పొందిన కార్మికులకు శుక్రవారం మండలంలోని చిన్న పొర్ల గ్రామంలోని రైతు వేదిక భవనంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మిక శాఖ నుంచి గుర్తింపు పొందిన లేబర్ కార్డుతో కలిగే ప్రయోజనాలను సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ అబ్దుల్ నయ్యూం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి : సర్పంచ్



ఉట్కూర్ : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సర్పంచ్ యశోదమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి కోరారు. శుక్రవార బడిబాట కార్యక్రమంలోభాగంగా మండలంలోని నిడు గుర్తి గ్రామ యూపీఎస్ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు ఆంగ్ల మాధ్య మంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటి వర కు 42 మంది విద్యార్థులు ప్రవేశం పొందారన్నారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ యశోదమ్మ, ఎస్ఎంసీ చైర్మన్‌లు కోట్ల నర్సిములు, మక్బుల్‌ఖాన్, ఉపాధ్యాయులు పద్మ, సునీత, సుజాత, సలాం, లియాకత్, ఆంజనేయులు, శ్రీనివాస్, ప్రవీణ్, నర్సిములు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


మాచర్లలో 'కంటివెలుగు'



గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలో కంటివెలుగు కార్యక్రమంలో శుక్రవారం కొనసాగింది.ఈ సందర్భంగా గ్రామంలోని 144మందిని పరిశీ లించి అందులో 5మందికి అద్దాలు అందజేశారు. 8 మందికి ఆర్డర్‌గ్లాసులు పంపారు. ఈ కార్యక్రమంలో మాచర్లలో సత్యచరన్ ,స్వర్ణలత, సూపర్ వైజర్,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం..

– ఇబ్బందుల్లో విద్యుత్ వినియోగదారులు



ధరూరు :జోగులాంబ గద్వాల జిల్లాలోని విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ వినియోగదారులు బిల్లులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి నెలకొంది. నెల నెల ఇళ్లకు వచ్చి బిల్లులు ఇవ్వకుండా ఇష్టానుసారంగా వచ్చి రెండు నెలలకి ఓ సారి వచ్చి బిల్లు ఇవ్వడం ఇస్తుండటంతో యూనిట్‌లు పెరిగే కొద్దీ బిల్లు ఎక్కువ రావడంతో సామాన్య ప్రజలు కట్టలేని పరిస్థితి దాపురించింది. ఉన్నతాధికారులు స్పందించి క్షేత్ర స్థాయి సిబ్బందిపై తగు చర్యలు తీసుకోకపోతే సామాన్య ప్రజల కరెంటు బిల్లు పెనుభారంగా మారుతుందని విద్యుత్ వినియోగదారులు వాపోతున్నారు.

పులి సంచారంపై ఆరా..

- స్పందించిన ఫారెస్ట్ అధికారులు



గట్టు : మండలంలోని ఇందువాసి గ్రామాన్ని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దేవరాజ్, గిఫ్ట్ రేంజ్ ఆఫీసర్ రాఘవేంద్ర, బీట్ ఆఫీసర్ ప్రసన్నలు శుక్రవారం సందర్శించారు. శుక్రవారం నవతెలంగాణ దినపత్రికలో పులి సంచారం అనే కథనానికి ఫారెస్ట్ అధికా రులు స్పందించారు. ఇందువాసి సమీపంలోని రామలింగేశ్వర గుట్టను సందర్శించి, పులి సంచరిస్తుందా? అనే విషయంపై ఆరాతీశారు. పులి ఉన్నట్లు ఆనవాళ్లు ఏమీ కనిపించలేదని అధికారులు పేర్కొన్నారు. కొందరూ పులిని చూశామని ఖరాకండిగా చెబుతున్నారు.. దీంతో ఫారెస్ట్ అధికారులు ఆ ప్రాంతంలో కెమెరాలు ఏర్పాటు చేసి వెళ్లిపోయారు.

తెలంగాణ ప్రభుత్వంలోనే పట్టణాల అభివృద్ధి

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

ధరూర్ : తెలంగాణ ప్రభుత్వంలోనే పట్టణాల అభివృద్ధి జరిగిందని, పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా మున్సిపాలిటీలలో మౌలిక సదుపాయాలు కల్పించి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పట్టణ ప్రగతి కార్యక్రమం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో జెండా ఎగుర వేసి ర్యాలీగా మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌కు చేరుకున్నారు. ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పట్టణ ప్రగతి దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ , కలెక్టర్, అదనపు కలెక్టర్ అపుర్వ చౌహాన్ తో కలిసి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రగతి అనే కార్యక్రమం చేపట్టి ప్రత్యేకంగా నిధులు కేటా యించి పట్టణ అభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గద్వాలలో 30 పార్కులు ఓపెన్ జీమ్ లు, క్రీడా ప్రాంగ ణాలు పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారానే ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్య మంత్రి ప్రత్యేక నిధుల కింద రూ. 30 కోట్లు అందించడం జరిగిందని పేర్కొ న్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ రూ .26 కోట్లు పట్టాణ అభివృధి కోసం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇటీ వలే ముఖ్యమంత్రి గద్వాల మున్సిపాలిటీకి రూ. 50 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి నిధుల ద్వారా ప్రజలకు అవసరమయ్యే అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. గద్వాల మున్సిపాలిటీ అభివృద్ధి కి చైర్మన్, కౌన్సిలర్లు సం యుక్తంగా కృషి చేయా లన్నారు. మున్సిపల్ సిబ్బంది సేవలు మరువలేనివని సఫాయి అన్న సలాం అన్న ముఖ్య మంత్రి మాటను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. మాట్లా డుతూ ఇంటింటికీ నీళ్లు, పట్టణ ంలో 60 శాతం సీసీరోడ్లు, డ్రైనేజిలు ఏర్పాటు చేసి గద్వాల మున్సిపాలిటీ దినదినాభివృధి చెందిందన్నారు. అభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్‌లు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విశేషంగా కృషి చేస్తున్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు, సిబ్బందికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం వచ్చిన తర్వాత ఆటో ఏర్పాటు చేసి చెత్త తీస్తున్నా మని, మున్సిపాలిటీ పై ప్రత్యేక ద్రుష్టి సారించి గద్వాల మున్సిపాలిటీలో రూ. 100 కోట్లతో అభివృద్ధి జరిగిందన్నారు.తెలంగాణ ప్రభుత్వం వచ్చాక 30 పార్కులు, జిమ్, వైకుంతధామం, సెగ్రికేషన్ షెడ్, క్రీడా ప్రాంగణాలు నెలకొల్పడం జరిగిందన్నారు.గద్వాల పట్టణ అభివృద్ధికి ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మెప్మా ద్వారా 44 మహిళా సంఘాలకు రూ.3.53 కో ట్ల రుణాల చెక్‌ను అందజేశారు. మున్సిపాలిటీ సఫాయి సిబ్బందిని సన్మానించారు. ఉత్తమ కౌన్సిలర్, ఉత్తమ మహిళలకు, బ్యాంకు నిర్వాహకులకు సన్మా నించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ జంబూ రామన్ గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, వైస్ చైర్మన్ బాబర్, రైతు సమన్వయ అధ్యక్షుడు, మున్సిపల్ కమి షనర్ నర్సిహులు, కౌన్సిలర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



కోస్గి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

- కేటీఆర్ చొరవతో మరింత అభివృద్ధి
- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



కోస్గి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నూతన సంస్కరణలతో పాటు కేటీఆర్ చొరవతో కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దశబ్ది ఉత్సవాలలో భాగంగా పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ కార్యాలయం నుంచి శివాజీ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాలాజీ పంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పట్టణ పట్టణ ప్రగతి దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా భారీగా నిధులు కేటాయిస్తున్నారన్నారు. కొత్తగా ఏర్పాటు చేసుకున్న కోస్గి మున్సిపాలిటీలో ఇప్పటి వరకు దాదాపు రూ. 100 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీలో కూరగాయల మార్కెట్ యర్డు, బస్టాండ్ ఆధునికీకరణ, బస్ డిపో, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, పబ్లిక్ టాయిలెట్లు, పార్కులు, ఓపెన్ జిమ్‌లు, సెంట్రల్ లైటింగ్ తదితర నిర్మాణాలను చేపట్టినట్లు పేర్కొన్నారు. మునుముందు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో కోస్గి మున్సిపాలిటీ అభివృద్ధికి మరిన్ని ప్రత్యేక నిధులు తీసుకువచ్చి కోస్గి మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తామన్నారు. అనంతరం కౌన్సిలర్లను అభినందిస్తూ ప్రశంసాపత్రాలను అందజేశారు. పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఘనంగా సన్మానించారు. పట్టణ మహిళా సమైక్యాలోని 9 మహిళా సంఘాలకు రూ. 68 లక్షల 50 వేల రుణాల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మేకల శిరీష రాజేష్, కమిషనర్ జగదీశ్వర్, పీఏసీఎస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి, కౌన్సిలర్లు బాలేష్, శ్రీనివాస్, బందప్ప, నాయకులు మేకల రాజేష్, వెంకట్ నర్సింహులు, శంకరయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాలో తప్పులకు తావివ్వొద్దు


- జాయింట్ కలెక్టర్ అపూర్వ చౌహాన్



ఉండవల్లి : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు.. ఓటర్ల జాబితా తప్పులు లేకుండా తయారు చేయాలని జోగు లాంబ గద్వాల జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ చౌహాన్ అన్నారు. శుక్రవారం అల్లంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అల్లంపూర్ నియోజకవర్గం లోని ఏడు మండలాల నుంచి బీఎల్ఓ,సూపర్వైజర్లకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 31 2022 సంవత్సరం నాటికి 9 వేల 23 ఓటర్లను తొలగించినట్లు తెలిపారు.ఇప్పటి నుంచి ఈ నెల 23 వరకు ఇంటింటికీ తిరిగి సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు ఏ పనులు చెప్పినా చేయకుండా ఓటర్ల సర్వేను తప్పులు లేకుండా చూడాలన్నారు. చని పోయిన వారిని వ్యక్తులు గుర్తించి డెత్ సర్టిఫికేట్ కుటు ంబ సభ్యుల ఆధారాలతో సంతకం తీసుకొని తొలగించాలని పేర్కొన్నారు. సిటింగ్ అభ్యర్థుల అభిప్రా యాలను తీసుకొని ఎక్కడ ఓటు హక్కు ఉండాలనే దానిపై నిర్దిష్టంగా క్లారిటీతో ఫామ్ సిక్స్ నమోదు చేసి హక్కు కల్పించాలని పేర్కొన్నారు. 18ఏళ్లపై బడిన వారిని ఓటర్లుగా నమోదు చేయాలని సూచించారు.సీఈఓ ముసాయిబాబా మాట్లా డుతూ దివాంగులుంటే కూడా నమోదు చేయాలని ఉదయం 5 గంటలవరకు సర్వే చేయాలని, ఏదైనా అను మానాలు ఉం టే సలహాలు తీసుకొని పనిచేయాలని సూచి ంచారు. పో లింగ్ బూత్‌ల పరిధిలో కూడా ఫొటోస్ స్కాని ంగ్ చేసి యాప్ ద్వారా నమోదు చేయాలని సూచించారు. ఓటర్ల నమో దులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది చేయలేదని హెచ్చరించారు. ప్రతిదీ ఫొ టోస్ స్కానింగ్ ద్వారా నమోదు తోనే సర్వే చేయాలన్నారు. కార్యక్ర మంలో ఆర్డీవో రాములు, సీడీపీఓ సుజాత , అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతో పట్టణ అభివృద్ధి

- పన్నుల వసూల్లో అలంపూర్‌కి మొదటి స్థానం
- మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్



అలంపూర్ : ప్రజల సహకారంతో అలంపూర్ పట్టణం అభివృద్ధి జరుగుతోందని మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమవెంకటేష్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నిత్యానంద్ ఆధ్వర్యంలో పట్టణ ప్రగతి దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో గత ఏడాది లాగే ఈ ఏడాది కూడా పన్నుల వసూల్లో అలంపూర్ మున్సిపాలిటీకి రాష్ట్రంలో మొదటి స్థానం దక్కిందని, ఇందుకుగాను వరుసగా రెండుసార్లు మున్సిపాలిటీకి అవార్డులు దక్కాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీ, పురపాలక సంఘం ఆటోలకు పూలమాలతో అలంకరించి పురవీధుల గుండా ఊరేగించారు. గాంధీచౌక్‌లో మానవహారం నిర్వహించి, మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 25 కోట్లు ప్రకటించినందుకుగాను ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పురపాలక కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పలురంగాలలో ఉత్తమ సేవలు అందించిన వారిని సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. మున్సిపల్ సిబ్బందికి రెండు జతల దు స్తులు, జాకెట్లు, గ్లౌజులు అందజేశారు. అనంతరం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ, ఏపీ జీవీబీ బ్యాంకు మేనేజర్లు, వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, కౌన్సి లర్స్ జయలక్ష్మి, ఇంతియాజ్ అలీ, లక్ష్మీ దేవమ్మ, సూక్ష్మ, సభినాబీ, సరోజమ్మ, సుదర్శన్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు అల్లాభకాష్, నాగలక్ష్మి, బత్కయ్య, సకినాబీ, పట్టణ ప్రజలు మోహన్ రెడ్డి, జితేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, పోలీస్ చె న్నయ్య, వెంక టరా మయ్య శెట్టి, విజయ్ కుమార్ రెడ్డి, హర్షద్, కృష్ణమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల అందజేత



దరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని ధరూర్ మండలంలోని గుడ్డందొడ్డి భాగంగా వివిధ గ్రామంలోని సంబంధించిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా జయశ్రీకు చికిత్స నిమిత్తం రూ. 28,000ు చెక్కు, హర్షవర్ధన్‌కు చికిత్స నిమిత్తం రూ.11,500 చెక్కు అందజేశారు. ఆరోగ్య పరిస్థితి బాలేక ఆసుపత్రిలో ఖర్చు పెట్టిన వాటికి సంబంధించిన బిల్లులను సీఎం సహాయ నిధి పంపితే సీఎం సహాయం కింద నమోదు చేసుకున్న వారికి లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా చెక్కుల అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ధరూర్ మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు తాళం..



మల్దకల్ : మండలంలోని శేషంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉపాధ్యాయరాలు పాఠశాలకు సక్రమంగా రాకపోవడం వల్లే విద్యార్థులకు చదువు రావడంలేదని గ్రామస్తులు సర్పంచుతో కలసి శుక్రవారం ప్రాథమిక పాఠశాలకు తాళం వేశారు. ప్రభుత్వం లక్షలు వెచ్చించి విద్యను అందించాలని ఇక్కడ నియమిస్తే మీరు చదువు చెప్పకుండా నిర్లక్ష్యం చేస్తారా అంటూ సర్పంచు ఉపాధ్యయురాలిపై మండిపడ్డారు. ఉపాధ్యాయు రాలిని తొలగించి ఆమె స్థానంలో మరో ఉపాధ్యాయరాలును నియమించి తమ పిల్లలకు మెరుగైన విద్య అందించేలా చూడాలని విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.

రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా



ధరూర్ : ఎర్ర తెగులు సోకి నష్టపోయిన సీడ్ పత్తి రైతులకు నష్టపరిహారం చెల్లించి పంటలకు బీమా సౌకర్యం కల్పించి వడ్డీ లేని రుణాలు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ ఏవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే ఈదన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గద్వాల జిల్లాలో 40 వేల ఎకరాల వరకు రాశి కావేరీ తులసి జేకే సీడు సదానంద తదితర కంపెనీలకు సంబంధించిన విత్తనాలు సిడుపత్తి రైతులు సాగు చేస్తున్నారని, ఈ సంవత్సరం కూడా వేల ఎకరాలలో సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. కానీ ఎర్ర తెగులు వైరస్ సోకి 40 50 రోజుల తర్వాత పంటలు మొత్తం పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని నివారించడంలో కంపెనీలు , ప్రభుత్వం విఫలం చెందిందని వాపోయారు. పెట్టుబడులు పెట్టిన రైతులు మాత్రం అప్పుల ఊబిలో కోరుకు పోతున్నారని, దీనిని నివారించే విధంగా పంటలకు బీమా సౌకర్యం కల్పించి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పరిహారం చెల్లించాలని ప్రతి సంవత్సరం కంపెనీలు రైతులతో నేరుగా అగ్రిమెంట్ చేసుకుని రైతులకు ఒక కాఫీ ఇవ్వాలని ఇది కంపెనీ వ్యవసాయం , పెట్టు బడికి ఇచ్చే సాయం వడ్డీలేని రుణం ఇవ్వాలని రైతు పండించిన విత్తనాలను కంపెనీలు జిన్నింగ్ కొరకు నవంబర్ డిసెంబర్ లో తీసుకున్న సందర్భంగా మార్చి 30వ తేదీ లోపు రైతులకు డబ్బులు ఇవ్వాలని అన్నారు. జిన్నింగ్ ఖర్చులు ఇతర ఖర్చులు కంపెనీలే భరించాలని తదితర సమస్యలు పరిష్కారం కోరుతూ ఏవో అందించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వీవీ నరసింహ, రైతు సంఘం నాయకులు తిమోతి,రాజు ,మల్దకల్లు నాగప్ప ,తిమ్మప్ప , ఎఫ్టను యేసేపు పాల్గొన్నారు.

విద్యార్థినులను అభినందించిన ఎమ్మెల్యే



ధరూరు : ఇటీవల జరిగిన 38వ జాతీయస్థాయి సీనియర్ కరాటే పోటీల్లో ధరూర్ మండలం కేంద్రానికి చెందిన ఒక పేద కుటుంబం కురువ వినోదు, ధరూర్ మండలంలోని ఓబులోనిపల్లి గ్రామంలో ఒక పేద కుటుంబం లో జన్మించి, గాయత్రి , ఇద్దరు విద్యార్థులు గోల్డ్ మెడలో సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి రాజశేఖర్ వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్లు నాగిరెడ్డి, శ్రీను, సర్పంచ్ మహబూబ్, బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్‌గౌడ్, నాగన్న, కురుమన్న, మాస్టర్ రషీద్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి ఘన నివాళి

ధరూరు :గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దర్మల్లి గురువారం సాయంత్రం గుండె పోటు మృతి చెందారు . ఈ విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మెహన్ రెడ్డి శుక్రవారం ఆయన స్వగృహం చేరుకుని పార్థీవ దేహా నికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కురువ సాయన్న పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే ధరూర్ మండల కేంద్రంలో చెందిన కురువ సాయన్న అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మరణం చెందారు. ఈ విషయం త ఎమ్మెల్యే ఆయన స్వగృహం చేరుకుని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంబడి కె.టి దొడ్డి జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్ దౌలు, సర్పంచ్ మహబూబ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, విజయ్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..

ధరూరు మండలకేంద్రంలోని కురువ సాయన్న మృతదేహానికి విజయ్‌కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు.రూ. 5000/-ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంజీవ్ స్మాట్, యూత్ ప్రధాన కార్యదర్శి, రామన్న, ఎంటికలి హనుమంతు, ఈదన్న , వార్డు మెంబర్ పరుశరాముడు తదితరులు పాల్గొన్నారు.